

గిరిజన మహిళా సర్పంచ్‌ను వేధించిన వారిని అరెస్టు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి: జిల్లాలోని ఆత్మకూరు మండలం అప్పారావుపాళెం సర్పంచ్ సోమా కుమారిని అప్పారావుపాళెంలోని ఆమె నివాసంలో సోమవారం యానాదుల సంక్షేమ సంఘం బందం పరామర్శించింది. ఆమెను స్థానిక నాయకులు, కొందరు అధికారులు వేధింపులకు గురి చేస్తూ, కనీసం కుర్చీ ఇవ్వకుండా అవమాన పరుస్తున్నారు.దీనిపై సర్పంచ్ ఆత్మకూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఎంపిపి, ఎంపిడిఒలను తప్పించి కేసు నమోదు చేశారు. దీనిని యానాదుల సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండించింది.దీనిపై కలెక్టర్, ఎస్‌పిలు స్పందించి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య, చేవూరు సుబ్బారావు, శ్రీనివాసరావు, ఉష, రమ్య, మల్లిక పాల్గొన్నారు.

వినోదం..దోపిడీ..!

- ◆సినిమా థియేటర్లు అ'ధర'హో
- ◆టికెట్, తినుబండాలు తినలేరు
- ◆అధికారులు పట్టించుకోరా

సంక్రాంతి పండుగల్లో ప్రజలకు సినిమా ఓ వినోదం.. పట్టణాలు, పల్లెలు తేడా లేకుండా ప్రజలు సినిమా చూస్తారు. ఇటీవల సినిమా టికెట్ ధరలు, తినుబండాలు కొనుగోలు చేయలేక థియేటర్లకు వెళ్లి చూడడానికి ముందుకు రావడం లేదు. టీవిల్లో చూసేస్తున్నారు. ఇటీవల విడుదలైన వీరసింహారెడ్డి, వాల్తేరు వీరయ్య థియేటర్లలో హాల్ చల్ చేస్తున్నాయి. తమిళ డబ్బింగ్ సినిమా వారసుడు సైతం ఉంది. టికెట్ ధరలు పెంచుకోడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వడం అటుంచింతే ఇది సరిపోదనట్లు థియేటర్ల యాజమాన్యం తినుబండాల ధరలు అమాంతంగా పెంచేశారు. కుటుంబాలను సినిమా వినోదం పేరుతో భారీగా దోపిడీ చేస్తున్నారు.

ఎంజిబి మాల్

ప్రజాశక్తి-నెల్లూరుప్రతినిధి

సంకాంత్రి పర్వదినాల్లో కోడిపందేలు, ఎడ్ల బండి పోటీలు, ముగ్గుల పోటీలు, అన్ని సరదాలతోపాటు సినిమా పెద్ద పిచ్చి ప్రజలకు, కుటుంబాలు ఆ మూడు రోజులు సినిమాను చూస్తారు. పండుగ సెలవులు కావడంతో పిల్లలు సినిమాకు వెళ్లడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. ఈ ఏడాది ఇద్దరు అగ్ర హీరోలు బాలకృష్ణ, చిరంజీవి సినిమాలు వీర సింహారెడ్డి, వాల్తెరు వీరయ్య , రెండు బ్లాక్‌బాస్టర్ టాక్ సొంతం చేసు కున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీర సిం హరెడ్డికి రూ.20, వాల్తేరు వీరయ్యకి రూ.25 టికెట్ పై పంచుకోడానికి అనుమతి ఇచ్చింది.దీంతో జిల్లా వ్యాపితంగా అన్ని థియేటర్లలో ధరలు పెంచారు.

ఆన్‌లైన్‌లో టికెట్స్ అమ్ముతున్నామని చెప్పారు. థియేటర్ యాజమానులు టికెట్స్ ఆన్‌లైన్‌లో బ్లాక్ చేసుకొని టికెట్లు ఎక్కువ ధరలకు అమ్ముకుం టు న్నారు. నెల్లూరు నగరంలో రూ.200 నుంచి రూ. 250 వరకు అమ్మకాలు చేశారు. ఆన్‌లైన్‌లో టికెట్ పై రూ.15 అదనంగా తీసుకుం టున్నారు. బోగి, సంక్రాంతి, కనుమ పండుగ రోజులు ఏఒక్క థియేటర్ ఖాళీగా లేదు. భారీగా అమ్మకాలు చేశారు. ఉన్న ధరలకు అధనంగా టికెట్ ధర పెంచారు. ఇది సరిపో దనట్లు బ్లాక్ చేసుకొని భారీగా అమ్మ కాలు చేసుకు న్నారు. రాజకీ యనేతలు, పోలీసులు, ఇతర అధి కారులు టికెట్ విషయంలో జోక్యం చేసు కోవడంతో సామాన్య ప్రేక్ష కులకు టికెట్లు అందుబాటులోకి రాలేదు. కరోనా తరువాత థియేటర్ల వద్ద సందడి సందడిగా ఉన్న సమ యంలో పాత రోజులు గర్తుకొ స్తున్నాయి.

థియేటర్ల దోపిడీ..!

సంక్రాంతి సినిమాల పేరుతో అగ్రహీరోల సినిమా చూడాలని ఆశపడుతోన్న ప్రేక్షులకు థియేటర్లు చుక్కలు చూపిస్తున్నాయి. ఒక్క కుటుం బంలోని నలుగురు సినిమాకు వెళ్లాలంటే రూ.వెయ్యి ఖర్చు చేసుకుం టున్నారు. ఇది అసలైన ధరలకు మాత్రమే. బ్లాక్‌లో కొనుగోలు చేయా లంటే మరో రూ.వెయ్యి ఖర్చుపెటు కున్నారు. ఎస్-2, మాల్స్‌లో ధరలు చూస్తే ప్రేక్షులకు చుక్కలు చూపిస్తు న్నారు. డౌంట్ నెట్ రూ. 100, బయట రూ.10 దొరికే వెజిటేరియన్ ఫఫ్ రూ. 100, పాప్‌కాన్, రెండు చిన్న కూల్ డ్రింక్స్ రూ.450 అమ్ముతున్నారు. కూల్ డ్రింక్స్ రూ.60 తీసుకుంటున్నారు. తినుబండాల ఒక్కసారిగా రూ.50 నుంచి రూ.100 శాతం పెంచేశారు. సంక్రాంతి కావడం, పిల్లలకు సెలవులు ఇవ్వడం, బయట ప్రాంతాల నుంచి వచ్చిన బంధువులతో కలిసి సినిమా చూడడానికి ఎక్కువ ప్రాధా న్యత ఇస్తు న్నారు. ఈ సంక్రాంతి వెళ్లిన తరువాత ప్రేక్షకులు థియేటర్లు రావాలంటే భయపడేలా ధరలు ఉంటున్నాయి.



థియేటర్‌లో తినుబండారాలు అమ్మే స్థలం

పొగాకు బ్యారెన్‌ను పరిశీలిస్తున్న బివి రాఘవులు

ఆటలు ఐక్యతకు దోహదం

బివి రాఘవులు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం: క్రీడలు ఐక్యతకు దోహదపడాలని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందాడి నర్సిం గరావు అన్నారు. వలేటివారిపాలెం మండలంలోని నలదలపూరు గ్రామంలో యువత ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్, టోర్నమెంటు నిర్వహించారు. ఈ పోటీలను వారు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువతీ, యువకుల మధ్య క్రీడలు ఐక్యతను పెంపొందించేందుకు దోహదపడాలన్నారు. ప్రతేడాది సాంప్రదాయంగా యువకులు పోటీలు జరపడం సంతోషంగా ఉందన్నారు. యువకులతో కరచాలనం చేశారు. కందుకూరు పట్టణ జట్టు విన్నర్స్‌గా నిలవగా, రూ.17వేలు, నలదలపూరు యువత రన్నర్స్‌గా నిలవడంతో, రూ.11,116 నగదు బహుమతులను గెలుచుకున్నారు. అనంతరం పొగాకు గ్రేడింగ్ కూలీలతో మాట్లాడారు. పొగాకు పంటను పరిశీలించారు. కార్యక్రమంలో పొన్నగంటి రామయ్య, మాజీ సర్పంచ్ ఉన్నం వెంకటేశ్వర్లు, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

ఆవిష్కరిస్తున్న కె.అజయ్‌కుమార్

ప్యాకెట్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి: అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం ఎన్ఎఫ్ పిఇ పి4 నెల్లూరు డివిజన్ 2023 సంవత్సరం నూతన ప్యాకెట్ క్యాలెండర్‌ను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్ కుమార్, కార్యదర్శి వెంకయ్య ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరిం చారు.కార్యక్రమంలో ఎం. రాఘవయ్య, సిహెచ్.వెంకటేశ్వర్లు తదితర సభ్యులు పాల్గొన్నారు.

గంజాయి ముఠాగుట్టు రట్టు

ఐదుగురు నిందితులు అరెస్టు

ప్రజాశక్తి-నెల్లూరు

హౌరా నుంచి చెన్నయ్ సెంట్రల్ మెయిల్ ట్రైన్‌లో అక్రమంగా గంజాయిని తరలిస్తోన్న అనంతపురం జిల్లాకు చెందిన నేతాజి, అల్లూరు సీతారామరాజు జిల్లాకు చెందిన పి.నాగేశ్వరరావు, విశాఖ పట్టణం జిల్లాకు చెందిన జి.కుమారి, అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన వి.చిన్నారి, తమిళనాడు రాష్ట్రానికి చెందిన రాజేష్ అను ఐదుగురు నిందితులను సెబ్ అధికారులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి 10 కేజీల డ్రై గంజాయి, కేజీ లిక్విడ్ గంజాయి, రూ.9లక్షల విలువ చేసే కారును సీజ్ చేశారు. సోమవారం నగరంలోని ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాల్‌లో సెబ్ అధికారులు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మీడియాకు వివరాలు వెల్లడిం చారు. 14వ తేది అర్ధరాత్రి, సెబ్ అధికారులకు నలుగురు వ్యక్తులు హౌరా చెన్నయ్ ట్రైన్‌లో గంజాయి అక్రమంగా తరలిస్తు న్నారని పక్కా సమాచారం వచ్చిందన్నారు. ఈ సమాచారం మేరకు ఎస్‌పి సిహెచ్ విజయరావు ఆదేశాల మేరకు సెబ్ డిఎస్ఇఒ కె లక్ష్మి పర్యవేక్షణలో సెబ్ సూపరిం టెండెంట్ ఎస్.రవి కుమార్, ఏఈఎస్ ఎస్ కృష్ణకిషోర్ ఆధ్వర్యంలో జెడి పోలీస్ బృందం ఇన్‌స్పెక్టర్ హుస్సేన్‌బాషా,ఎస్ఐ బాలకృష్ణ, కె.పి కిషోర్, సిబ్బంది రైల్వే స్టేషన్‌లో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా సెబ్ పోలీసులను చూసిన ఓ వ్యక్తి పారిపోయేందుకు ప్రయత్నించగా పోలీసులు వెంబడించి అదుపులోకి తీసుకొని విచారించగా తనతోపాటు మరో ముగ్గురు వ్యక్తులు ట్రైన్‌లో ఉన్నారని, మేమందరం పాడేరు గ్రామంలో ఓ వ్యక్తి నుంచి గంజాయి కొనుగోలు చేసి చెన్నయ్‌లోని రాజేష్ అనే వ్యక్తికి అందజేసేందుకు వెళ్తున్నట్లు తెలిపా రన్నారు. నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు తడ వద్ద గంజాయిని తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్న రాజేష్‌ను అదుపులోకి తీసుకున్నా రన్నారు. అదే సమయంలో అతని వద్ద ఉన్న ఓ కారును సైతం సీజ్ చేశా మన్నారు.

పోలీసుల అదుపులో నిందితుడు

సిపిఎం నాయకుడు గంప శేషయ్య మృతి

ప్రజాశక్తి-నెల్లూరు

మాదరాజ గూడూరు సిపిఎం సీనియర్ నాయకులు గంప శేషయ్య15వ తేదీన అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న సిపిఎం జిల్లా నాయకులు శేషయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం నిర్వహించిన శేషయ్య అంత్యక్రియలకు హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ గంప. శేషయ్య మాదరాజ గూడూరు శాఖ కార్యదర్శిగా నెల్లూరు డివిజన్లో జరిగిన లోతట్టు చెరువు సాగుదారుల పోరాటాలలోను, పాదయాత్రలో పాల్గొని ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. గ్రామంలో పార్టీ పెరుగుదల కోసం గట్టిగా కడవరకు నిలబడ్డారని శేషన్న ఆశయాలను నేటి యువతరం ముందుకు తీసుకుపోవాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు మాదాల. వెంకటేశ్వర్లు, సిపిఎం సీనియర్ నాయకులు పొట్టేపాలెం చంద్రమౌళి, జిల్లా కమిటీ సభ్యులు అల్లాడి గోపాల్, తిరకాల దయాకర్, రూరల్ మండల కార్యదర్శి ఆలూరి తిరుపాలు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు నేలపాటి రఘురామయ్య, ముత్యాల నాగయ్య ఎం.పెంచలయ్య, ఎం. పుల్లయ్య, ఎంవి రమణ, మల్లె సింహగిరి, పారిచర్ల శ్రీనివాసులు పి. సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

పలుచోట్ల సంక్రాంతి ఆటలపోటీలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి–నెల్లూరు

డివైఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా కనుమ పండుగను పురస్కరించుకొని సోమవారం నగరంలోని పలు ప్రాంతాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ముగ్గుల పోటీలు, తాడు లాగడం, మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్ లాంటి పోటీలలో మహిళలు పాల్గొన్నారు. ములుముడి, కోటమిట్ట ప్రాంతంలోని మన్సూర్ నగర్‌లో 53 డివిజన్లోని గాంధీ గిరిజన కాలనీ, జనార్దన్ రెడ్డి కాలనీ, విజయ డెయిరీ సెంటర్, భగత్ సింగ్ కాలనీ, ఐదు సెంటర్లలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతేడాది సంక్రాంతికి యువతీ యువకులకు ఆటలపోటీలు నిర్వహిస్తుంటా మన్నారు. ఈ ఏడాది ఆటల పోటీలను నిర్వహిం చామని తెలిపారు. యువతీ యువకుల్లో పండుగ దినాల్లో సహృదమైన వాతావరణ కల్పించేందుకు యువకుల్ని చెడు మార్గాల వైపు పోకుండాదోహద పడుతా యన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్‌బీ, నగర కార్యదర్శి కత్తి పద్మ, ఆయా ప్రాంతాల ఐద్వా కమిటీ కార్యదర్శులు, అధ్యక్షులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గుడ్లూరు

ఆటల పోటీలు అన్ని వర్గాలని కలిపి ఐక్యంగా ఉంచుతుందని ఫలితంగా సమాజంలో సమస్యలను పరిష్కారం చేయడానికి ఉపయోగపడు తుందని సిఐటియు మండల కార్యదర్శి కె.వెంకయ్య అన్నారు. సిఐటియు ఐద్వా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గుడ్లూరులో ఎం ఎస్ ఆర్ గిరిజన కాలనీలో ఆటల పోటీలు వేడుకగా ఆది సోమవారాలు నిర్వహించారు. వారికి దాత రామిశెట్టి సేవా ట్రస్ట్ అధినేత ఆర్ వంశీ బహుమతులను కానుకలు ఈ సందర్భంగా విజయోతులకు అందజేశారు. ముగ్గుల పోటీల్లో 29 మంది గిరిజన, తదితర మహిళలు పాల్గొన్నారు. యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వలేటివారిపాలెం

మండలంలోని బడేవారిపాలెం గ్రామంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. యువత ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఫైనల్‌కు కాకుటూరు, బడేవారిపాలెం జట్లు నిలిచి, తలపడ్డాయి. బడేవారిపాలెం జట్టు విజయం సాధించగా, విన్నర్స్‌గా కాకుటూరు జట్టు నిలిచింది. ఈ సందర్భంగా విన్నర్ జట్టుకు రూ. 20,116 నగదు బహుమతితో పాటు ట్రోఫీని అందజేశారు.రన్నర్స్‌కు రూ. 15,116 ఇచ్చారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో సంబరాలు జరిపారు. నేకునాంపురం గ్రామ బిసికాలనీలో యువత ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గులపోటీలు, చిన్నపిల్లలకు ఆటలపోటీలు జరిపి, అనంతరం బహుమతులు పంపిణీ చేశారు. ఇంకా బడేవారిపాలెం ఎస్సీకాలనీలోనూ కార్యక్రమాలు జరిగాయి. పండుగ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో ఉంటున్న ప్రజలందరూ గ్రామాలకు చేరుకోవడంతో సందడి వాతావరణం నెలకొంది.

తోటపల్లిగూడూరు

భారత దేశ సంస్కృతికి సంక్రాతి వేడుకలు అద్దం పడుతాయని సిపిఎం మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పొట్లపూడి గ్రామంలో డివైఎఫ్ ఐ, సిపిఎం శాఖ కార్యదర్శి మస్తానయ్య ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గెలుపొందిన మహిళలకు బహుమతి ప్రదానం చేశారు. డివైఎఫ్ఐ .సిపిఎం ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో పొట్లపూడి గ్రామ శాఖ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మండలం లో సంక్రాంతి పండుగ సంబురాలు అంబరాన్నంటాయి. ముఖ్యంగా మాచర్లవారి పాలెం గ్రామంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త, దాత నాయుడు ఆదికేశవుల రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాతి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. మహిళలకు ముగ్గుల పోటీలు, విద్యార్థిని లకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. తన తండ్రి నాయుడు దశరథరామిరెడ్డి జ్ఞాపకార్థంగా ఆధికేశవులరెడ్డి చుట్టుపక్కల గ్రామాలలోని సుమారు వెయ్యి మందికి పైగా పేద మహిళలకు చీరలు, పురుషులకు పంచెలు, దుప్పట్లు అందజేశారు. కార్యక్రమాల్లో నాయుడు వెంకట నరసారెడ్డి, నాయుడు అమతేష్ రెడ్డి, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు ఇంగిలేల బాలకష్ణ, ప్రజలు పాల్గొన్నారు.



పదారుపల్లిలో బహుమతులు అందజేస్తున్న దృశ్యం

పొదలకూరు

మండలంలోని నావూరు పల్లిలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. పలువురిని ఆలోచింప చేసేలా అందంగా తీర్చిదిద్దిన ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ పోటీల్లో విజేతలైన వారికి బహుమతులను అందజేశారు. ప్రథమ, ద్వితీయ ,తతీయ, చతుర్ధ, పంచమ బహుమతులను వరుసగా కాకు.ప్రవీణ, మాము డూరు .పార్వతీ, చేబ్రోలు. పద్మ, కాకు.లలితా, బిట్టా.ప్రశాంతి గెలుచుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గాలి.వెంగయ్య, స్పాసర్లు్.వెంకటేశ్వర నాయుడు, గుదే.రామకష్ణ, పసుపులేటి. ప్రసాద్, జడపల్లి.ప్రసన్న కుమార్‌లు మాట్లాడారు. అమ్మవారి పాలెం పీ.ఈ.టీ ఉపాధ్యాయులు బి. సురేంద్ర, తెలుగు లెక్చరర్ చంద్రశేఖర్ వ్యవహరిం చారు. కార్యక్రమంలో ఆర్గనైజర్లు కాకు పవిత్ర, ప్రవీణ, పాల్గొన్నారు.

పదారుపల్లిలో

రూరల్ నియోజకవర్గ పరిధిలోని 23వ డివిజన్ పదారుపల్లిలో కబడ్డీ, ముగ్గుల పోటీల విజేతలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సోమవారం బహుమతులను అందజేశారు.ఇటీవల సంక్రాంతి సందర్భంగా ఈ పోటీల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పొట్లూరి స్రవంతి, స్థానిక కార్పొరేటర్ ఒరిస్సా శ్రీనివాసరెడ్డి, పాతపాటి ప్రభాకర్ రెడ్డి, (పుల్లారెడ్డి) 23వ డివిజన్ ఇంఛార్జ్ మొయిల్లా సురేష్ రెడ్డి, 21వ డివిజన్ అధ్యక్షులు చేముడుగుంట కేశవులు తదితరులు పాల్గొన్నారు.

డివైఎఫ్ఐ,ఆవాజ్ ఆధ్వర్యంలో నెల్లూరు

స్థానిక 4వ డివిజన్ ప్రాంతంలో డివైఎఫ్ఐ, ఆవాజ్ కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి ఆటల పోటీలు నిర్వహించారు. సీనియర్ , జూనియర్ రెండు విభాగాల్లో కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె రషీద్ మాట్లాడుతూ పిల్లలు హిందూ ముస్లింలు ఐక్యంగా ఉండి ఆటల సందర్భంగా ఆటలాడి ఆరోగ్య వంతులు అవ్వాలని సూచించారు. అలాగే నగర కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ ఈ రోజుల్లో పిల్లలు చెడు అలవాట్లకు బానిస అవుతున్నారని అలా కాకుండా ఆటలాడి దేహదారుఢ్యాన్ని పెంపొందించుకునే విధంగా ఉండాలని, బాగా చదువుకోవాలని ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపు నిచ్చారు. అవాజ్ నగర కార్యదర్శి రియాజ్ మాట్లాడారు. గెలుపొందిన క్రీడాకారులకు ఆవాజ్, డివైఎఫ్ఐ. సభ్యులు ఎస్‌డి రవూఫ్, నాలుగో డివిజన్ సిపిఎం సెక్రటరీ షేక్ రవూఫ్, సాదిక్, ఫరీద్, రాహుల్ అహ్మద్ బహుమతులు అందజేశారు.

'గడప గడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-కందుకూరు: మండలంలోని మహదేవపురం గ్రామం పంచాయతీ కాకి బంగారక్క పాలెంలో "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం శాసనశే, సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్య ంలో మంగళవారం జరుగుతుందని వైసిపి మండల అధికార ప్రతినిధి గంగవరపు. వెంకటరావు తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 8:00 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి కందుకూరు మండల ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ నాయకులు, వివిధ పదవులు పొందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయలని . గంగవరపు వెంకటరావు కోరారు.

శ్రీవేణుగోపాల స్వామి మహోత్సవం

ప్రజాశక్తి-ఉలవపాడు: కనుమ పండుగ సందర్భంగా ఉలవపాడులో శ్రీవేణుగోపాల స్వామి మహోత్సవం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం ఉదయం స్వామి కాళ్యాణం సాయంత్రం. ఉలవపాడు నడిబొడ్డున ఉన్నా కోనేరు లో స్వామివారిని ప్రత్యేక పూలు విద్యుత్ అంలకరణతో కనుక పండుగ జరిగింది. కార్యక్రమంలో సుధీర్ చంద్రారెడ్డి, దేవాలయం కార్యానిర్యాహణ అధికారి జానకమ్మ నిర్వహించారు.

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి చెప్పిన మేరకు సోమవారం బొగ్గుల సంఘం, జనార్ధన కాలనీ ఎస్‌టీ ఏరియా లో ఉన్న పేదలకు మాంసాహారాన్ని పంపిణీ చేశారు. కనుమ పండుగ సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి అభిమాని వైసిపి నాయకులు యడ్ల మాధవ రెడ్డి, 80 మంది పేదలు పాల్గొన్నారు.

సిఐ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-రాపూరు: రాపూరు ఇన్‌ఛార్జీ సిఐగా సంగం సిఐ రవి నాయక్ ను నియమిస్తూ ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకు రాపూరు సిఐగా ఉన్న నాగమల్లేశ్వరావు బదిలీ అయ్యారు.నూతనంగా నియమితులైన నాయక్ రేపు బాధ్యతలు తీసుకోనున్నట్లు సమాచారం.

'ముక్కాల' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు: నెల్లూరు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (నుడా) ఛైర్మెన్ ముక్కాల ద్వారకానాథ్ జన్మదిన వేడుకలు సోమవారం నగరంలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. వైసిపికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఆయన్ను స్వయంగా కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. వైసిపి నేతలు, పెద్ద ఎత్తున వారి కార్యాలయానికి చేరుకుని శుభాకాంక్షలు చెప్పారు. నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ముక్కాల ద్వారకానాథ్‌చే భారీ కేక్ ను కట్ చేయించి శుభా కాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నేతలు దార్ల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ గోగుల నాగరాజు, జనార్ధన్ రెడ్డి, చంద్ర, కార్తీక్‌లు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ వర్ధంతిని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కందుకూరు.

పట్టణంలోని శ్రీ వెంగమాంబ కళ్యాణమండపంలో సోమవారం కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరావు పత్రికా సమావేశం నిర్వహించారు. నాగేశ్వరావు మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ బుధవారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, కీ"శే నందమూరి తారకరామారావు 27వ వర్ధంతి సందర్భంగా, పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఉదయం 10 గంటలకు నివాళు లర్పించిన అనంతరం శ్రీ వెంగమాంబ కళ్యాణ మండపంలో ఉదయం 10.30 గంటలకు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగు లెజండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ కార్యక్రమం, వర్ధంతి సభ నిర్వహించబడునని తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు, యువకులు ఈ మహా రక్తదాన కార్యక్రమంలో విరివిగా పాల్గొని, రక్తదానం చేసి వర్ధంతి సభను జయప్రదం చేయాలని తెలిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని చెప్పారు. 151 అసెంబ్లీ స్థానాలతో గెలుపొందిన జగన్మోహన్ రెడ్డి ప్రజలకు కనిపించకుండా ఉంటున్నారని చెప్పారు. ఆయన బయటికి రావాలంటే భారీ భద్రత మధ్య వస్తున్నారన్నారు. ఎవరు కూడా ఎలాంటి సభలు, సమావేశాలు పెట్టకుండా జీవో నెంబర్ వన్ తీసుకువచ్చారన్నారు. కోర్టు కూడా దీన్ని తప్పు పట్టిందన్నారు. ఒక నియంత లాగా పరిపాలన సాగిస్తున్నారని ఎన్టీ రామారావు చేసిన పరిపాలన ఒక్కసారి చూసుకోవాలని చెప్పారు. వర్ధంతి సభను జయప్రదం చేయవలసిందిగా కోరారు.కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దామమల్లేశ్వరరావు, కందుకూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, మాజీ పట్టణ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, నెల్లూరు పార్లమెంట్ అధికారి ప్రతినిధి గోచిపాతల మోషే, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహ కార్యదర్శి చిలకపాటి మధు, నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇంటూరి నాగేశ్వరరావు

సునీత మృతికి నివాళులు

పజాశక్తి -ఉలవపాడు ఉలవపాడు మండలం, కరేడు ర్యాంప్‌లోని పిటిపి ఫ్యాక్టరీ కార్మికులు, పిటిపి స్టాప్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) మాజీ అధ్యక్షులు చిలకపాటి మాలకొండయ్య భార్య చిలకపాటి సునీత సోమవారం అనారోగ్యంతో చాకిచర్లలో మృతి చెందింది. అంత్యక్రియలు సందర్భంగా ఆమె మతదేహానికి పిటిపి స్టాప్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) అధ్యక్షులు చిమటా.శ్రీనివాసులు పూలమాలవేసి జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ మాట్లాడుతూ పిటిపి ఫ్యాక్టరీ లో కార్మికుల సమస్యలపై యాజమాన్యంతో పోరాడే క్రమంలో సిఐటియు యూనియన్ చేసే నిర్ణయాలలో, నాయకులతో ఎంతో విదేయతతో, అంకితభావంతో ఉండేవారని గుర్తు చేశారు. సిఐటియు అంటేనే అభిమానంతో ఉండే వారని అన్నారు. నివాళులు అర్పించిన వారిలో యూనియన్ ఆఫీస్ బేరర్ చిలకా. శ్రీనువాసులు ఉన్నారు. సునీతకు సంతాపం తెలిపినవారిలో సిఐటియు ప్రకాశం జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసులు, సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య, గుడ్లూరు మండల కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు, సిఐటియు ఉలవపాడు మండల కార్యదర్శి ఎస్.డి. గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు.

భౌతికకాయం వద్ద నివాళు లర్పిస్తున్న దృశ్యం

క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

విద్యార్థి దశ నుంచే క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని వైసీపీ సేవా దళ్ రాష్ట్ర అధ్యక్షులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సూచించారు. ఇటీవల నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో విజేతలకు సోమవారం నెల్లూరు రూరల్‌లోని బుజ బుజ నెల్లూరులో జరిగిన కార్యక్రమంలో బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా యువతకు ఆటల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ప్రథమ బహుమతిగా 10వేలు,ద్వితీయ బహుమతిగా రూ.5వేలు అందజేశారు.కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బద్దెపూడి నరసింహగిరి, రాము, నరేష్ పాల్గొన్నారు.

బిఎస్ఆర్ విగ్రహం ఏర్పాటుకు స్థల పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ప్రజా వైద్యుడు, మాజీ శాసనసభ్యులు డాక్టర్ బి.సుందర్ రామిరెడ్డి కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడానికి ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక బి.ఎస్.ఆర్. సెంటర్ వద్ద అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల వారు స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారందరూ కలసి స్థానిక హిల్ రోడ్డుకు, బస్టాండ్ వైపు పోవు రోడ్డునకు కార్నర్‌లోని స్థలంలో విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, పలు పార్టీల నాయకులు చల్లా రవికుమార్ రెడ్డి, డేవిడ్ రాజు, నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, దావా పెంచలరావు, ముజ్జు, సూరా భాస్కర్‌రెడ్డి, సత్యం తదితరులున్నారు.

అడిషనల్ జిల్లా కోర్టును ఏర్పాటు చేయాలి



ప్రజాశక్తి-కావలి : కావలిలో అడిషనల్ జిల్లా జడ్జి కోర్టును తక్షణం ఏర్పాటు చేయించాలని ప్రముఖ న్యాయవాది, మాజీ ఎ.జి. పి.పొట్టూరు శ్రీనివాసులు, ఎపి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మన్మధరావును కోరారు. సోమవారం కావలికి వచ్చిన హైకోర్టు జడ్జిని స్థానిక పోలీస్ కమాండ్ కంట్రోల్ ఆఫీస్‌లో ఉన్న గెస్ట్‌హౌస్‌లో పొట్టూరు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదరు కోర్టు కావలిలో ఏర్పాటు చేస్తే, న్యాయవాదులకు, కక్షిదారులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఆయనకు జడ్జి స్పందిస్తూ, సదరు కోర్టు మంజూరుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. కార్యక్రమంలో కావలి జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ ఉమర్‌ఫర్వేజ్, స్పెషల్ మేజిస్ట్రేట్ పరుచూరు, ఆడిట్ ఏ.కె.శీనానాయక్, కావలి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సురేంద్ర, న్యాయవాదులు జి.మాల్యాద్రి, డి.వేణుగోపాల్ రెడ్డి, చక్రపాణి, జి.రాజేంద్రవరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన కాలనీలో దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : కావలి మండలం తుమ్మలపెంట పరిధిలోని మర్రెడ్డివెంపురం గిరిజన కాలనీలోని పేదగిరిజనులకు సోమవారం కావలి పట్టణ న్యాయవాది ఐ.సాయిప్రసాద్ తన పుట్టిన రోజు సందర్భంగా నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాయి ప్రసాద్ మాట్లాడుతూ విద్యాహక్కు, తమ పిల్లలను బడికి పంపాలని చట్టం బాలబాలికలకు వివరించారు. ముఖ్యంగా 12 సంవత్సరాలలోపు పిల్లలందరూ బడికివెళ్లి విద్యను అభ్యసించాలన్నారు. ప్రభుత్వం కల్పించే వసతులు ఉపయోగించుకొని ప్రతిభా చదువుకొని వారి ప్రాంతాలకు స్థాయి నుంచి క్రమశిక్షణ నేర్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే విద్య ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపాలని తెలిపారు. కార్యక్రమంలో మరో న్యాయవాది బాబూరావు, సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి పాల్గొన్నారు. అలాగే బాల్య వివాహాలు చేయడం నేరం అని కూడా న్యాయవాది బాబూరావు, మాలకొండారెడ్డి, గిరిజనులకు వివరించారు.

ప్రయివేటు ఉపాధ్యాయులకు సంక్రాంతి కానుక

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు నియోజకవర్గ ప్రయివేటు ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా కొందరు ప్రయివేట్ ఉపాధ్యాయులకు సంక్రాంతి కానుకలను ఆ సంఘం గౌరవాధ్యక్షుడు స్థానిక 20వ వార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ప్రయివేట్ ఉపాధ్యాయుల సంఘం సంఘాధ్యక్షుడు ఒక్కు కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రయివేట్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు. కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రయివేట్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులందరికీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డితో మాట్లాడి 10 అంకణాల స్థలాన్ని కూడా అందచేసేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రయివేట్ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు ఒంటేరు మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి గాడి సుధాకర్, నెహెమియా, ప్రియానాధం, హజరత్‌రెడ్డి, రమేష్, శకుంతల, హరికృష్ణ, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా కలుగోలమ్మ గ్రామోత్సవం

ప్రజాశక్తి-కావలి : స్థానిక గ్రామ దేవత కలుగోళ శాంభవి ఆలయ ధర్మకర్తల ప్రతినిధి కసవరాజు కృష్ణమోహన్ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుక సందర్భంగా కావలి గ్రామ దేవత కళగోల శాంభవి గ్రామోత్సవం ప్రశాంతంగా విజయవంతం కావడంపై ఆయన హర్షం వ్యక్తంచేశారు. ఆలయంలో నిర్వహించిన సంక్రాంతి ఉత్సవాలకు గతంలో ఇటివలి కాలంలో ఎన్నడూ లేని విధంగా భక్తులు భారీగా తరలివచ్చారని, అయినప్పటికీ ఆలయంలో ఉత్సవ నిర్వాహకులు, అర్చకులు, అమ్మవారి భక్తుల సేవలతో, పోలీసు శాఖ ఏర్పాటు చేసిన భారీ బందోబస్తుతో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా, విజయవంతంగా ముగియడంపై కృష్ణమోహన్ ఆనందం వ్యక్తం చేశారు. భక్తులు పండుగనాడు ఉదయం నుంచి రాత్రి పదకొండు వరకు అమ్మవారి దర్శనం కోసం తరలిరావడం ఆమె మహత్యంను చాటినట్లయిందన్నారు. అందరి సహకారంతో భవిష్యత్తు ఆలయ ఉత్సవాలు ఇదేరీతిలో ఘనంగా నిర్వహించుకునేందుకు అందరూ సహకరించుకోవాలని, కళుగోళమ్మ మహత్యం చాటాలని కృష్ణ మోహన్ కోరుతూ ఆలయ ధర్మకర్తల ప్రతినిధిగా కసవరాజు కుటుంబం తరపున ధన్యవాదాలు తెలిపారు.

కారు - బైక్ ఢీ
- ఒకరు మృతి

క్రైం కార్నర్

ప్రజాశక్తి-వరికుంటపాడు : వేగంగా వెళ్తున్న కారు, బైకు అదుపుతప్పి ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో వ్యక్తి మృతి, మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన వరికుంటపాడు మండలం విరువూరు సమీపంలో సోమవారం చోటుచేసుకుంది. వివరాల మేరకు.. మండలంలోని పెద్దిరెడ్డి పల్లికి చెందిన ఆర్ల యేసేబు, దాసులు పామూరు నుండి స్వగ్రామానికి బైక్ పై వెళ్తుండగా, గండిపాలెం నుండి పామూరుకు వేగంగా వెళ్తున్న కారు అదుపుతప్పి ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో బైక్ పై వెళ్తున్న ఏసేబు (52) మృతి చెందగా, దాసుకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు గాయపడిన వారిని పామూరు ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకొని, వివరాలు సేకరిస్తున్నారు. ఈ ప్రాంతంలో ప్రమాదాలు అధికంగా చోటుచేసుకుంటున్నాయని, అధికారులు తగు నివారణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

కోడి పందేల స్థావరంపై దాడులు

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండల పరిధిలోని రామపురం సమీపంలో కోడిపందేల స్థావరాలపై ఎస్ఐ బాలమహేందర్‌నాయక్ దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నలుగురు పందెం రాయుళ్లను, రెండు కోళ్లను, రూ.2910 నగదును స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ తెలిపారు. ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నారాయణ, కానిస్టేబుల్ చంద్రపాల్, హోంగార్డు చంద్ర పాల్గొన్నారు.

'డివైఎఫ్ఐ' ఆధ్వర్యంలో ఆటల పోటీలు

ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయనిర్ణేత

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం 22వ వార్డు వెంగళరావు నగర్ నవ వికాస్ సెంటర్‌లో సంక్రాంతి సందర్భంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆది, సోమ వారాల్లో పిల్లలకు ఆటల పోటీలు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో సుమారు 100 మందికి పైబడి మహిళలు పాల్గొన్నారు. ప్రథమ బహుమతి దాసరి నిత్య, ద్వితీయ బహుమతి కందేపి వెంకటలక్ష్మి, ప్రమీల, తృతీయ బహుమతి పసుపు లేటి వెంకటలక్ష్మి గెలుపొందారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా ఉపాధ్యాయులు కె.రాజ రాజేశ్వరి, కె.పద్మావతి, కవిత, వ్యవహరించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పెంచల నరసింహం మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా 22వ వార్డు వెంగళరావునగర్‌లో పిల్లలకు ఆటల పోటీలు మరియు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. దీంతో మహిళల్లో చైతన్యం ఐక్యత పెరుగుతుందన్నారు. అంతేకాకుండా అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక చేసిన వాగ్దానాలు అమలు చేయకుండా కాలయాపన చేయడం వైసిపి ప్రభుత్వానికి తగదని విమర్శించారు. రాష్ట్రంలో మహిళలపై జరిగేఅఘాయిత్యాలపై డివైఎఫ్ఐ పోరాడు తుందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతుందన్నారు. మహిళలు చైతన్యవంతులై సంఘటితంగా దాడులను ఎదుర్కోవాలని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా పిల్లలకు పరుగుపందెం, కుర్చీలు, ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం కావలి పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, నాయకులు పసుపులేటి తిరుపాలు, భోగి శెట్టి వెంకటేశ్వర్లు, భోగిశెట్టి కిష్టయ్య, చెన్నయ్య, సిఐటియు కావలి పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్, డివైఎఫ్ఐ నాయకులు కోటేశ్వరావు, పసుపులేటి శ్రీనివాసులు, వినయ్, తదితరులున్నారు.

వవ్వేటి వెంకటసుబ్బారెడ్డి, కరకంబాక రామయ్య స్మారక ఆటలు పోటీలు

ప్రజాశక్తి-కోవూరు : భారత ప్రజాతంత్ర యువజన సమైక్య ఆధ్వర్యంలో గుమ్మల్ల దిబ్బ, పాటూరు, పల్లెపాలెంలో సంక్రాంతి సందర్భంగా వవ్వేటి వెంకటసుబ్బారెడ్డి, కరకంబాక రామయ్య స్మారకంగా ఆటల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలు కుర్చీలాట, చిన్నపిల్లలకు స్లోసైక్లింగ్, తాడులాగుట లెమన్‌స్పూన్ ఆటలు, సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలు యువకులు చిన్న పిల్లలు ముగ్గులు పోటీలలో పాల్గొన్నారు. గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. కార్యక్రమంలో వవ్వేటి మల్లీ కార్జునరెడ్డి, శేషయ్య, శివకుమార్, మాభాషా, సురేష్, చాన్‌బాషా, విజయ్ కుమార్, గోపాల్, రమేష్, కాలేషా, గోవర్ధన్, శ్రీనయ్య, ఖాజావలీ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆటల పోటీలు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : డివైఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా కనుమ పండుగను పురస్కరించుకొని సోమవారం బుచ్చిరెడ్డిపాళెంలో మహిళలు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ముగ్గుల పోటీలు, తాడు లాగడం, మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్ లాంటి పోటీలలో మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతేడాది సంక్రాంతికి యువతీ యువకులకు ఆటలపోటీలు నిర్వహిస్తుంటామని, ఈ ఏడాది కూడా గుంటూరు వెంకట్రావు స్మారక సంక్రాంతి ఆటలు పోటీలను నిర్వహించామని తెలిపారు. యువతీ యువకుల్లో పండుగ దినాల్లో సహృదమైన వాతావరణం కల్పించేందుకు యువకుల్ని చెడు మార్గాల వైపు పోకుండాదోహద పడుతాయని అని తెలిపారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు కొమ్మి శ్రీనివాసులు, దత్త శ్రీ కోటయ్య, ఉపాధ్యక్షులు దుర్గాప్రసాద్, డివైఎఫ్ఐ నాయకులు సతీష్, పెంచలయ్య, సాయి చైతన్య, శంకర్ మహిళా సంఘం నాయకులు ఒంటేరు రమణమ్మ, కప్పా సుజాతమ్మ, ఆవాజ్ నాయకులు షేక్ జానీ భాషా, షేక్ ఖాదర్‌బాషా, ఒంటేరు ప్రభాకర్, సిఐటియు నాయకులు చల్లకొలుసు మల్లికార్జున తదితరులున్నారు.

బహుమతులు అందజేస్తున్న డాక్టర్ షకీలా

ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : సంక్రాంతి పండుగ పురస్కరించుకొని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలోని అరుంధతీయవాడ మాతమ్మ ఆలయ ప్రాంగణంలో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఎస్ఆర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ షకీలా, తెలుగుదేశం రాష్ట్ర మహిళా కార్యదర్శి పూలమే శైలజారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ షకీలా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని సమాజంలో సగభాగం ఉన్న మహిళలు తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. పులిమి శైలజా రెడ్డి మాట్లాడుతూ సమాజం అభివృద్ధి చెందాలంటే మహిళలు చైతన్యం పెంపొందించుకోవాలన్నారు. ఐద్వా నాయకురాలు గుల్జార్ బేగం మాట్లాడుతూ మహిళలు వారి హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐద్వా టౌన్ కమిటీ సభ్యురాలు కొండా లక్ష్మమ్మ, అరుంధతీయ వాడ కమిటీ కార్యదర్శి కొండా మణి, హేమలత, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరులోని 29 డివిజన్‌లో...

విఎంఆర్ నగర్ నందు స్థానిక డివైఎఫ్ ఐద్వా కమిటీ ల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు జరిగాయి. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. సంక్రాంతి సందర్భంగా నెల్లూరు రూరల్ డివైఎఫ్ఐ కమిటీ పరిధిలోని అన్ని డివిజన్లో యువతి యువకులకు ఆటలు పోటీలు ముగ్గుల పోటీలు స్థానిక డివైఎఫ్ఐ మహిళా సంఘం కార్యకర్తలు నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రూరల్ కార్యదర్శి కండె కోటేశ్వరరావు మాట్లాడారు. రూరల్ పరిధిలోని జక్కా వెంకయ్య నగర్ సుందరయ్య కాలనీ విఎంఆర్ నగర్ వెంగళరావు నగర్ వైయస్సార్ నగర్ మల్లయ్య గుంట కొత్తూరు తదితర ప్రాంతాల్లో ఆటల పోటీలు క్రికెట్ కబడ్డీ స్లో సైక్లింగ్ రన్నింగ్ రేస్ లెమన్ స్పూన్ ముగ్గులు పోటీలు షటిల్ టోర్నమెంట్ ఆటలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నెల్లూరు మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు మాజీ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బత్తల కష్ణయ్య , ఆవాజ్ జిల్లా అధ్యక్షులు రఫీ అహ్మద్ ఆవాజ్ రూరల్ కార్యదర్శి మేర, అహమ్మద్ మాజీ డివైఎఫ్ఐ నాయకులు వీర్ల శ్రీనివాసులు ఒంగోలు సుధీర్ కొండా ప్రసాదు డివైఎఫ్ఐ రూరల్ నాయకులు దేవతాటి రాజా దేవతాటి సతీష్ డబ్బుగుంట శ్రీనివాసులు అఖిల్ చంటి వంగదారి శ్రీనివాసులు తరుణ్ మహిళా సంఘం నాయకులు జాకీర విజయలక్ష్మి శ్రీలత శ్రీవిద్య ఖాదర్బీ పావని రాజేశ్వరమ్మ పాల్గొన్నారు.

సంక్రాంతి ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి కొడవలూరు

డివైఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా కనుమ పండుగను పురస్కరించుకొని సోమవారం యల్లాయపాలెంలో మహిళలు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ముగ్గుల పోటీలు, తాడు లాగడం, మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్ లాంటి పోటీలలో మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి ఏడాది సంక్రాంతికి యువతీ యువకులకు ఆటలపోటీలు నిర్వహిస్తుంటామని, ఈ ఏడాది కూడా సంక్రాంతి ఆటలు పోటీలను నిర్వహించామని తెలిపారు. యువతీ యువకుల్లో పండుగ దినాల్లో సహృదమైన వాతావరణ కల్పించేందుకు యువకుల్ని చెడు మార్గాల వైపు పోకుండా దోహదపడుతాయని తెలిపారు. కార్యక్రమంలో వడ్లపూడి నరసయ్య గోనె దయాకర్, భూలోకం కాంతారావు, పోతుగుంట పరశురామయ్య, తల్లు శీనయ్య పాల్గొన్నారు.

ఫిర్యాదు చేస్తున్న టిడిపి నాయకులు

ఎస్ఐకు టిడిపి నేతల ఫిర్యాదు

ప్రజాశక్తి-విడవలూరు

సమాజంలో బిసి కులాలకు చెందిన రాజకీయ నాయకుల ఎదుగుదలను వైసిపి నేతలు ఓర్వలేకున్నారని టిడిపినేత చెముకుల కృష్ణచైతన్యయాదవ్ సోమవారం ఎస్ఐ ఆనంద్ భాస్కర్ బాబుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి కులాలకు చెందిన నాయకులను చాలామంది అనగా తొక్కుతున్నారని అనేక రకాలుగా దుష్ప్రచారం చేస్తూ తప్పుదోవ పట్టిస్తున్నారని బిసి నాయకులపైనే కాక వారి కుటుంబ సభ్యులను కూడా అందులో లాగుతున్నారని సభ్యసమాజంలో ఇది ఎంతవరకు సబబని ఇటువంటి మళ్లీ జరిగితే తగిన మూల్యం చెల్లించుకుంటారని టిడిపి నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని తిక్క వరంలో ఇనకుర్తి నాగార్జున జ్ఞాపకార్థంగా సోమవారం యువత నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎస్ఐ విశ్వనాథరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడమంటే ప్రాణదానం చేయడమేనన్నారు. రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయాలైన క్షతగాత్రులకు, అనారోగ్యంతో బాధపడుతూ అత్యవసర పరిస్థితుల్లో రక్తం కొరతను తీర్చి పలువురి ప్రాణాలను కాపాడేందుకు రక్తదాన శిబిరాల్లో సేకరించిన రక్తం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో వైసిపి మాజీ మండల కన్వీనర్ పాల్గొని రక్తదానం చేశారు. వైసిపి నాయ కులు చంద్ర నారాయణస్వామి, పొంగూరు సుధాకర్, బోయపాటి నాగేశ్వరరావు, బత్తిన సుధాకర్, బోయపాటి రమేష్, గంగినేని విజయ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : మండలంలోని లింగరాజు అగ్రహారంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ప్రారంభానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాకర్ల ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తాగేటిపాలెం గ్రామంలో ఇల్లు అగ్ని ప్రమాదానికి గురై సర్వం కోలిపోయిన పరసు కిషోర్, అరుణమ్మల విషయం కాకర్ల సురేష్ దృష్టికి గ్రామస్తులు తీసుకురాగా సంఘటన స్థలాన్ని వెంటనే పరిశీలించి రూ.25వేలు తక్షణ నగదు సహాయం అందించారు. కార్యక్రమంలో గాలి శ్రీనివాసులు, గొట్టిపాటి మురళి, బెల్లం మధు, తలపనేని కేశవప్రసాద్, బెల్లం మాధవరావు, కొర్రపాటి ప్రమోద్, దావులూరి మధు, గాలి మధు, గాలి చంద్ర, మహేంద్ర, గొట్టిపాటి మహేశ్వరరావు, గొట్టిపాటి దినేష్, గాలి చైతన్య, కుట్టుబోయిన లక్ష్మినారాయణ నిర్వాహకులుగా వ్యవహరించారు. మాజీ సర్పంచ్ కొర్రపాటి రామారావు, మాజీ జెడ్‌పిటిసి శ్రీనివాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎకు సంక్రాంతి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-జలదంకి : మండల వైసిపి కన్వీనర్ చేవూరు జనార్ధన్‌రెడ్డి హైదరాబాద్‌లోని ఎంఎల్ఏ నివాసంలో ఉదయగిరి ఎంఎల్ఏ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి శాంతికుమారిలను మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి శుభదినాలను పురస్కరించుకొని కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎంఎల్ఏను శాలువాలతో, పుష్పగుచ్ఛాలతో సత్కరించి ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, చేవూరు జనార్ధన్‌రెడ్డికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు మనమంతా ఇచ్చే గౌరవానికి తెలుగు వారికి ప్రత్యేకమైన కళలకు సంక్రాతి పండుగ ప్రతీక అన్నారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజల జీవితాల్లో కొత్త కాంతులు రావాలని ఆకాంక్షించారు. భోగి, మకర సంక్రాతి, కనుమ పండుగలను ప్రతి కుటుంబం సంతోషంగా జరుపుకోవాలని కోరారు.

ముగిసిన సంక్రాంతి క్రీడా సంబరాలు

గెలుపొందిన ఈగల్ టీం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

క్రీడల్లో పాల్గొంటే ఆరోగ్యంతో పాటు జ్ఞాపకశక్తి పెరుగుతుందని బిఎస్ఆర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ షకీలా, శ్రీ వెంకటేశ్వర ప్రజా వైద్యశాల అధినేత డాక్టర్ ప్రణీత్ పేర్కొన్నారు. సోమవారం ఆత్మకూరు పట్టణంలోని డివైఎఫ్ఐ క్రీడా సంబరాలు ముగిశాయి. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో జక్కా వెంకయ్య ప్రాంగణంలో గత నాలుగు రోజుల నుంచి జరుగుతున్న సంక్రాంతి క్రీడా సంబరాలు నేటితో విజయవంతంగా ముగిశాయి. ఈ ముగింపు సభకు డాక్టర్ బిఎస్ఆర్ వైద్యశాల అధినేత షకీలా, శ్రీ వెంకటేశ్వర ప్రజా వైద్యశాల అధినేత డాక్టర్ ప్రణీత్, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నంద శ్రీనివాసులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ఎస్.కె సంధాని, డివైఎఫ్ఐ మాజీ బాల్ బ్యాడ్మింటన్ జాతీయ క్రీడాకారుడు మల్లిక శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన షటిల్ క్రీడలో ఉదయ్, కృష్ణ టీం మొదటి స్థానంలో సాధించగా, కార్తీక్, కిషోర్ టీం రెండో స్థానం కైవసం చేసుకున్నారు. మూడో స్థానంలో సుభాహాన్ని, బాబు టీములు విజయం సాధించారు. క్రికెట్ మొదటి స్థానంలో ఈగల్ టీం విజయం సాధించిగా, రెండో స్థానం 11 ఇడియట్ టీం నిలిచింది. ఫుట్‌బాల్ క్రీడల్లో ఆత్మకూరు ఫుట్ బాల్ క్లబ్ టీం మొదటి స్థానం సాధించింది. దీనికి కెప్టెన్‌గా కనిష్క రెండవ స్థానం గ్రీనరీ టీం కెప్టెన్‌గా సైదుల్లా సాధించారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు ముఖ్య అతిథులు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ డివైఎఫ్ఐ కార్యకర్తలు క్రమం తప్పకుండా నిర్వహించడం ఎంతో గర్వంగా ఉందన్నారు డివైఎఫ్ఐ ఎంతో క్రమశిక్షణ ఉన్న యువజన సంఘం అని తెలిపారు. కార్యక్రమంలో క్రీడల నిర్వహకులు క్రీడల నిర్వాహకులు ఆళ్ల హాజరత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాల్లో సిపిఎం నేతలు

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని పురిణి పాత హరిజనవాడలో ఆదివారం మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆ గ్రామంలో ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశారు. మహిళలు పోటా పోటీగా కళ్లు చెదిరే విధంగా ఆయా రంగులతో చక్కగా ముగ్గులను వేశారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా జిల్లా ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కంచుపాటి విజయలక్ష్మి, సిపిఎం టౌన్ శాఖా కార్యదర్శి షేక్ అబ్దుల్ రషీద్ పాల్గొని మహిళలు వేసిన ముగ్గుల పరిశీలించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇవి కేవలం వినోదం కోసమేనని ఎవరు పోటీగా భావించవద్దని తెలియజేశారు. ఇందులో భాగంగా మొదటి బహుమతి రూ.2000, రెండవ బహుమతి రూ.1500 మూడో బహుమతి రూ.1250, నాలుగో బహుమతి రూ.1000, ఐదో బహుమతి రూ.500 ఇచ్చినట్లు వివరించారు. కావున ఈ పోటీలలో 20 మంది ముగ్గులు వేశారని మిగతా సభ్యులకు క్యాదేజీలను అందజేశామన్నారు. కార్యక్రమంలో నేతగాని రమణయ్య, మాల్యాద్రి తదితరులున్నారు.

మహిళలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

బండలాగుడు పోటీలు

ప్రజాశక్తి-జలదంకి

మకర సంక్రాంతి సందర్భంగా ఆదివారం బ్రాహ్మణక్రాకలో రాష్ట్రస్థాయి ఎద్దులు బండలాగు పోటీలు బ్రాహ్మణ క్రాక యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వచ్చిన ఎద్దులు బండలాగు పోటీలలో తమ సత్తాను చాటాయి. కడప జిల్లాకు చెందిన ఖాదరాబాద్ నాగ సుబ్బారెడ్డి ఎద్దులు ప్రథమ స్థానంలో నిలిచి రూ.50వేల బహుమతిని పొందాయి. జిలుముడి బ్రదర్స్ మొదట బహుమతిని అందజేశారు. వైఎస్ఆర్ కడప జిల్లాలోని కళ్లూరుకు చెందిన పెరుమాళ్ శివకృష్ణ యాదవ్ ఎద్దులు ద్వితీయ స్థానంలో నిలవగా, బ్రాహ్మణక్రాక గ్రామానికి చెందిన ఇందూరు శంకర్ లింగం జ్ఞాపకార్థం ఇందూరి బ్రదర్స్ రూ.35,000 నగదును అందజేశారు. వైఎస్ఆర్ కడప జిల్లా హనుమ గుత్తికి చెందిన నింగటి శృతిప్రియ ఎద్దులు మూడో స్థానంలో నిలవగా, బ్రాహ్మణ క్రాకకు చెందిన వేలమూరి రామకృష్ణారెడ్డి జ్ఞాపకార్థం వేలమూరి బ్రదర్స్ రూ.25,000 నగదును బహుమతిగా ప్రధానం చేశారు. వైఎస్ఆర్ కడప జిల్లా పోతిరెడ్డిపల్లికి చెందిన మూలే బైపరెడ్డి ఎద్దులు నాలుగవ స్థానంలో నిలవగా, బ్రాహ్మణక్రాక గ్రామానికి చెందిన పున్నం రోసిరెడ్డి రూ.15వేలు నగదును బహుమతిగా అందజేశారు. వైఎస్ఆర్ కడప జిల్లా బైరగావి గురు మల్లికార్జున, సాయినాథ్ శర్మకు చెందిన ఎద్దులు ఐదవ స్థానంలో నిలువగా, బ్రాహ్మణ క్రాకకు చెందిన దేవరపల్లి కొండారెడ్డి రూ.10వేలు నగదును బహుమతిగా అందజేశారు. ఈ పోటీల లో పాల్గొన్న ప్రతిఒక్క ఎద్దుల జతకు రూ.5వేలు చొప్పున కన్సలేషన్ బహుమతులు అందజేశారు. నలుమూలల నుంచి ప్రజలు రావడంతో బ్రాహ్మణక్రాకలో పండగ వాతావరణం నెలకొంది.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-పొదలకూరు : పట్టణంలోని టైలర్స్ కాలనీలో ఇటీవల మృతిచెందిన ఉపాధ్యాయుడు చేబోలు శ్రీనివాసులు కుటుంబానికి, కుటుంబ సంక్షేమ సంఘం తరపున సంఘీభావంగా విరాళం లక్షా 25 వేల రూపాయల చెక్కును పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి బాబు రెడ్డి సోమవారం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి శేషులు, కుటుంబ సంక్షేమ సంఘ కార్యదర్శి శివ ప్రసాద్, రాష్ట్ర కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, పొదలకూరు మండల గౌరవ అధ్యక్షులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

28న విగ్రహ ప్రతిష్ఠ

ప్రజాశక్తి-పొదలకూరు : 28వ తేదీన మండలంలోని లింగంపల్లి గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ అంగరంగ వైభవంగా జరుగుతుందని గ్రామస్తులు సోమవారం తెలిపారు. 27వ తేదీ శుక్రవారం ఉదయం 9:30కు గణపతి పూజ, తదితర కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

సతీష్‌రెడ్డిని కలిసిన ఎంపిపి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : కేంద్ర రక్షణ శాఖ సలాహాదారు, ప్రముఖ శాస్త్రవేత్త గుండ్రా సతీష్ రెడ్డిని ఆత్మకూరు మండలం మహిమలూరు గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆత్మకూరు ఎంపిపి కేతా వేణుగోపాల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సతీష్‌రెడ్డిని శాలువాలతో సత్కరించారు. సంక్రాంతి సందర్భంగా సతీష్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలసి మహిమలూరులోని సాయిబాబా మందిరంతో పాటు పలు దేవాలయాల్లో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఎంపిపి వేణుగోపాల్‌రెడ్డితోపాటు సంగం సిఐ రవినాయక్, వైసిపి నాయకులు సానా వేణుగోపాల్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి-ఉదయగిరి

మేకపాటి వెంకరెడ్డి మెమోరియల్ జూనియర్ కాలేజ్ 2012- 2014 పూర్వ విద్యార్థులు సోమవారం గెట్ టు గెదర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చదువు చెప్పిన అధ్యాపకులను కాలేజ్ ప్రిన్సిపాల్ ఇతర సిబ్బంది పాల్గొని ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజమోహన్‌రెడ్డి అగ్రికల్చరల్ యూనివర్సిటీ ఏర్పాటు కోసం ప్రభుత్వం వారికి రాసి ఇవ్వడం అభినందనీయమని కొనియాడారు. 2011లో మేకపాటి ఆలోచన కృషి వల్లే దూరప్రాంతాలకు వెళ్లకుండ ఆధునిక ల్యాబ్ పరికరాలతో జిల్లాలోని ది బెస్ట్ ఇన్‌స్పెక్టర్ కలిగిన జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేశారన్నారు. చదివిన కాలేజీ అగ్రికల్చర్ కాలేజీగా ఉండబోతుందని ఈ గెటు గెదర్ ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. అనంతరం మధుర స్మృతులు కాలేజీలో చదువుతున్న జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. నాడు కాలేజీలో చదివిన విద్యార్థులు సాఫ్ట్‌వేర్ కంపెనీలలో ఇతర రంగాలలో రాణిస్తున్నారని గర్వకారణంగా ఉందని చదివిన గురువుల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి 2012-14 బ్యాచ్ పూర్వ విద్యార్థులు అనిల్ గౌతమ్ రఫీ రషీద్‌లకు స్నేహితులు అభినందనలు తెలియజేశారు. విదాయ గురువులను పూలమాలలు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఇంతియాజ్, వెంకటస్వామి, భారతి, మంజుల, అంజాద్, ప్రస్తుత ప్రిన్సిపాల్ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

18వ వార్డులో చీరలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : సంక్రాంతి పండుగను పురష్కరించుకొని ఉపాధ్యాయుడు శానం కృష్ణ, దివ్య ప్రణీత దంపతుల ఆద్వర్యం లో సోమవారం పట్టణంలోని 18 వార్డులో సంక్రాంతి సంబరాలు సందర్భంగా చీరల వితరణ నిర్వహించారు. ఈ సంక్రాంతి సంబరాలలో రామిశెట్టి చారిటబుల్ ట్రస్ట్ అధినేత, పారిశ్రామిక వేత్త రామిశెట్టి వెంకటసుబ్బారావు పాల్గొన్నారు. అనంతరం సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న 500మంది పేదలకు రామిశెట్టి చీరలు, బిర్యానీ పొట్లాలు అందించారు. అనంతరం రామిశెట్టి వెంకటసుబ్బారావు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అందరి పండుగ అన్నారు. ఇలాంటి సంక్రాంతి పండుగను పురష్కరించుకొని గత 10 సంవత్సరాలుగా పేదలకు సేవా కార్యాక్రమాలు చేయటం అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మరిన్ని సేవలందించి సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు పొందాలన్నారు. కార్యక్రమంలో రామిశెట్టి సుబ్బారావు చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు మెతుకు రాజేశ్వరి, స్థానికులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

వృద్ధులకు సరుకులు పంపిణీ చేస్తున్న సమితి సభ్యులు

ప్రజాశక్తి-కావలి : డి.ఆర్. విశ్వోదయ సేవా సమితి ఆధ్వర్యంలో కావలి వెంగళరావు నగర్‌లోని తమ కార్యాలయంలో 50మంది నిరుపేద వృద్ధులకు రూ.60 వేలు విలువ చేసే బియ్యం, వంటింటి సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ వినయ్‌కుమార్‌రెడ్డి, సేవాసమితి చైర్‌పర్సన్ దొడ్ల ఆదిలక్ష్మి, వారి కుమారుడు దొడ్ల విశాల్, కోడలు ఆశ్రిత, కూతురు శీతల్, అల్లుడు నవనీత్‌రెడ్డి, మనుమరాలు అశ్విక నల్లపురెడ్డి రాహిన్‌రెడ్డి, సేవాసమితి డైరెక్టర్, కూనం తాతిరెడ్డి, సభ్యులు రామకృష్ణ, సతీష్‌సింగ్, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దొడ్ల విశాల్ మాట్లాడుతూ తన తాత డి.ఆర్. తనకు చాలా మంచి విషయాలు చెప్పేవారని, తనకు స్ఫూర్తిఅని, వృద్ధులను ప్రతి ఒక్కరూ గౌరంగా, ప్రేమగా చూడాలన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సేవాసమితి డైరెక్టర్ కూనం తాతిరెడ్డి మాట్లాడుతూ డి.ఆర్. చేసిన సేవలను, వినయ్‌కుమార్ రెడ్డి అల్లుడు నవనీత్‌రెడ్డి వారి తల్లి దండ్రులు, కావలి మున్సిపాలిటీకి లక్షల విలువ చేసే సోడియం హైడ్రోక్లోరైడ్ జంబో స్ప్రే మిషన్ కరోనా సమయంలో వితరణ ప్రశంసనీయమన్నారు.